విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 12 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

- పపంచంలో అగ్రనేత గా ర్యాంకింగ్
- మోడీ దరిదాపుల్లో లేని ప్రపంచ నాయకులు
- ఎనిమిదో స్థానానికి పడిపోయిన డోనాల్డ్ ట్రంప్
- రెండో స్థానంలో దక్షిణ కొరియా డీజే మ్యుంగ్
- మూడు నాలుగు ప్లేస్లలో అర్జెంటీనా, కెనడా అధిపతులు

న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను

-మిగతా 3 లో



## జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిది

తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలక భూమిక

- సిద్ధాంత రాజకీయాలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్



హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే పృతేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో

-మిగతా 3 లో

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా




- తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరం
- పభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పని
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని

-మిగతా 3 లో



## స్వచ్ఛమైన గాలి పీల్చిన ఢిల్లీ..

- మెరుగుపడిన ఢిల్లీలో వాయు నాణ్యత
- జూలైలో 67 ఏక్యూఐ రికార్డు

న్యూఢిల్లీ

వాతావరణంలో మార్పులు.. ఢిల్లీకి ఊరటను తీసుకొచ్చాయి. చాన్నాళ్ల తర్వాత ఢిల్లీలో వాయు నాణ్యత మెరుగుపడింది. ఈ ఏడాది జూలైలో దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇంప్రూవ్ అయ్యింది. వాయు నాణ్యత సంతృప్తికర కేటగిరీలో నమోదు అయ్యింది. ఢిల్లీలో ఈ కేటగిరీలో ఎయిర్ క్వాలిటీ చూపించడం చాలా అరుదైన విషయం. జూలై 23వ తేదీన సిటీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) కేవలం 67గా నమోదు అయ్యింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం 67 ఏక్యూఐ అనేది సంతృప్తికరమైంది.సాధారణంగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువ. ఫ్యాక్టరీలు, వాహనాలు, పంట కాలుష్యంతో

-మిగతా 3 లో



## కాంగ్రెస్ బీసీ పాలిటిక్స్ పేరుతో మోసం

- నేతలకన్నా పార్టీయే సుప్రీం
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

మహబూబ్ నగర్-ప్రజా స్వేచ్ఛ

బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి

-మిగతా 3 లో

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

- హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు




పనాజి,-ప్రజా స్వేచ్ఛ

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు.

-మిగతా 3 లో



## మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

- ఎన్‌కౌంటర్‌లో నలుగురు హతం..!

ఛత్తీస్‌గఢ్-ప్రజా స్వేచ్ఛ

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించారు. మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం నేపథ్యంలో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో కాల్పులు జరిగాయని బస్తర్ రేంజ్ ఐడీ సుందర్‌రాజ్ పీ తెలిపారు. కాల్పులు జరిగిన ప్రాంతం నుంచి ఇప్పటి వరకు నలుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంకా కాల్పులు

-మిగతా 3 లో

## ఆందోళనకరంగా ఏపీ ఆర్థిక పరిస్థితి

కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్

అమరావతి,-ప్రజా స్వేచ్ఛ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది



-మిగతా 3 లో

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు

హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు- చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై



-మిగతా 3 లో

## సరికొత్త మైలురాయిని చేరనున్న ఇస్రో..

- 30న నాసాతో కలిసి తొలిసారిగా నిసార్ మిషన్..!

న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ




భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో త్వరలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నది. నాసాకు చెందిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఈ నెల 30న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించనున్నది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ సైతం ధుృవీకించారు. ఈ నెల 30న నిసార్ సింథటిక్ అపెర్చర్ రాడార్) మిషన్‌ను ప్రయోగించనున్నట్లు తెలిపారు. జులై 30న సాయంత్రం 5.40 గంటలకు ఏపీలోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు నాసా తెలిపింది. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు.

-మిగతా 3 లో

# హమాస్ కథ ముగించాల్సిందే..


### ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ మేరకు ఉగ్రవాద సంస్థ హమాస్‌పై విరుచుకుపడ్డారు. హమాస్‌కు శాంతి నెలకొల్పడంపై ఆసక్తిలేదని వ్యాఖ్యానించారు. ఇక హమాస్ కథ ముగించాల్సిందేనని పేర్కొన్నారు. గాజాలో దాడులు తీవ్రతరం చేయాలంటూ ఇజ్రాయెల్‌కు అధ్యక్షుడు సూచించారు.స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. 'హమాస్‌కు ఎటువంటి డీల్ చేసుకునేందుకు ఇష్టం లేదు. వాళ్లకు శాంతి నెలకొల్పడంపై ఆసక్తి లేదు. వాళ్లు చావాలని కోరుకుంటున్నట్టు ఉంది. ఇది చాలా దారుణం. ఇక దాని కథ ముగించాల్సిందే. గాజా లో మొదలు పెట్టిన పనిని పూర్తి చేయాలి. ప్రక్షాళన చేయండి. దాడులను ఉద్ధృతం చేయండి' అంటూ ఇజ్రాయెల్ కు ట్రంప్ సూచించారు.కాగా, మధ్యప్రాచ్యంలో శాంతి చర్చలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ హమాస్‌తో చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ విషయంలో తమ వ్యూహాల్ని సమీక్షించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. చర్చల్లో ప్రతిష్టంభనకు హమాస్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. ఇక హమాస్ చెరలో బందీలను విడిపించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ తెలిపారు.

# కారులో ఎత్తుకెళ్లి మైనర్ అమ్మాయిపై అత్యాచారం



**జిరక్‌పూర్-ప్రజా స్వేచ్ఛ**

మొహాలీలో 16 ఏళ్ల అమ్మాయి ని రేప్ చేశారు. కదులుతున్న కారులోనే అత్యాచారానికి పాల్పడ్డారు. జూలై 23వ తేదీన ఈ ఘటన జరిగింది. చండీఘడ్-అంబాలా జాతీయ రహదారి సమీపంలోని వీఐపీ రోడ్డు మెట్రో మాల్ దగ్గర ఈ ఘటన రాత్రి 8 గంటలకు జరిగింది. సెలూన్‌లో పనిపూర్తి చేసుకుని ఆటోరిక్షా కోసం రోడ్డుపై ఎదురుచూస్తున్న సమయంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆ అమ్మాయిని బలవంతంగా కారులోకి లాగేశారు.కారు ప్రయాణిస్తున్న సమయంలో ఆమెపై దాడి చేశరు. ఆ తర్వాత నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. ఆమెపై లైంగికంగా దాడికి పాల్పడ్డారు. దాడి సమయంలో బాధితురాలి సోదరుడి పేరును నిందితులు చెప్పినట్లు తెలుస్తోంది. నేరానికి పాల్పడిన తర్వాత మళ్లీ ఆ అమ్మాయిని ఎత్తుకెళ్లిన లొకేషన్‌లో వదిలేశారు. బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.జిరక్‌పూర్ పోలీసులు కేసు రిజిస్టర్ చేసి విచారణ మొదలుపెట్టారు.

## టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చాం.. ముంబై ఎయిర్‌పోర్ట్‌కు వరుస బాంబు బెదిరింపులు



**ముంబై-ప్రజా స్వేచ్ఛ**

దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌కు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. శనివారం ఉదయం ముంబై పోలీసులకు ఫోన్ చేసిన ఆగంతకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేలుడు సంభవిస్తుందంటూ బెదిరింపులకు పాల్పడ్డారు.విమానాశ్రయం టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చామని, త్వరలో పేలుతుందంటూ ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు మూడు వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్‌కాల్స్ వచ్చాయి. బెదిరింపు ఫోన్‌కాల్స్‌తో అప్రమత్తమైన పోలీసులు భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఎయిర్‌పోర్ట్ వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, గంటల తరబడి తనిఖీలు చేసినా ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అస్సాం-పశ్చిమ బెంగాల్ సరిహద్దు సమీపంలో యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ల నుంచి ఈ కాల్స్ వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో కాల్ చేసిన వారిని గుర్తించేందుకు, బెదిరింపుల వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అమెరికా

### ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అమెరికా నిర్ణయంపై పాక్ తాజాగా స్పందించింది. టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో ఇషాక్ దార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాక్ మంత్రి మాట్లాడుతూ.. 'టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే సార్వభౌమాధికారం అమెరికాకు ఉంది. యూఎస్




నిర్ణయంతో మాకు ఎలాంటి సమస్యా లేదు. వారి ప్రమేయం ఉందని ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు. మేము స్వాగతిస్తాము' అని వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇషాక్ దార్ పేర్కొన్నారు. అయితే, టీఆర్ఎఫ్‌కు లష్కరే తోయిబాకు ముడిపెట్టడం మాత్రం తప్పని స్పష్టం చేశారు. ఆ సంస్థను తాము కొన్ని సంవత్సరాల క్రితమే కూల్చేశామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ మారణహోమానికి తామే బాధ్యులమని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకున్న విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత టీఆర్ఎఫ్‌ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 25 మంది మృతి

**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**

గత 21 నెలలుగా హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 25 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. జికిమ్ క్రాసింగ్ సమీపంలో సహాయ ట్రక్కుల కోసం వేచి చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక, తుపాకీ కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పలువురు గాయపడినట్లు షిఫా ఆసుపత్రి సిబ్బంది వెల్లడించారు.ఇదిలా ఉండగా.. యుద్ధంతో



తల్లడిల్లుతున్న గాజాలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ఆకలితో 100 మందికి పైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ(యూఎన్ ఆర్‌డబ్ల్యూ) తెలిపింది. మరణించిన వారిలో అధికంగా పిల్లలు ఉన్నట్లు పేర్కొంది. గాజాలోని ప్రజలను నడుస్తున్న శవాలుగా అభివర్ణించిన ఏజెన్సీ జోర్డాన్, ఈజిప్టులో తమకు చెందిన 6,000 ట్రక్కుల లోడుతో సమానమైన ఆహార, వైద్య సరఫరాలు నిలిచి ఉన్నాయని తెలిపింది.ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 59 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు. గాజాలోని ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తేలింది.

# మరో విమానం ప్రమాదం..

### పైలట్‌తో సహా ఇద్దరు మృతి



**ఇటలీ-ప్రజా స్వేచ్ఛ**

ఇటలీలో ఘోర విమానం ప్రమాదం చోటుచేసుకుంది. ఒక చిన్న విమానం హైవేపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టుండి రోడ్డుపై కుప్పకూలింది. దీంతో విమానం కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఇద్దరు మృతి చెందాగా.. ఇద్దరు బైకర్లు గాయపడ్డారు. ఆ విమానం రోడ్డును ఢీకొనడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది.

# ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం

### -ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది



**ద్రాస్ -ప్రజా స్వేచ్ఛ**

ఉగ్రవాదానికి సపోర్టు ఇస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కార్గిల్ యుద్ధ సంస్మరణం సందర్భంగా ద్రాస్‌లో జరిగిన విజయ్ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్‌కు సందేశం ఇచ్చామని, అలాగే పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్య అని ఆయన పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి భారత్‌కు తీవ్ర గాయాన్ని ఏర్పర్చిందని, అయితే ఈసారి ఇండియా బాధపడడమే కాదు, ఆ చర్యకు ప్రతీకార చర్యను కూడా చూపించిందన్నారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదన్న సందేశాన్ని ఇచ్చామన్నారు.కార్గిల్ యుద్ధ వీరులను స్మరించేందుకు మూడు ప్రాజెక్టులను ఆర్మీ చీఫ్ ప్రారంభించారు. అమరులకు నివాళి అర్పించేందుకు ఈ-శ్రద్ధాంజలి పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. 1999 నాటి కార్గిల్ యుద్ధ గాథలు వినేందుకు క్యూఆర్ కోడ్ ఆడియో గేట్‌వేను కూడా ఆయన ప్రారంభించారు. ప్రతి ఏడాది జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను సెలబ్రేట్ చేస్తున్న విషయం తెలిసిందే. కార్గిల్ యుద్ధ వీరుల స్మారకాన్ని విజిట్ చేయకుండానే ప్రజల తమ హీరోలకు ఈ-శ్రద్ధాంజలి ప్రకటించవచ్చు. ప్రజల్లో ఆ నాటి యుద్ధ పరిస్థితులపై చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ-శ్రద్ధాంజలి ప్రారంభించారు. ఇండస్ వ్యూవ్ పాయింట్ అనే ప్రాజెక్టును కూడా లాంచ్ చేశారు. దీని వల్ల విజిటర్స్ ఎల్వోసీ వద్దకు వెళ్లవచ్చు. బటాలిక్ సెక్టార్‌లోని ఎల్వోసీ ప్రాంతాన్ని ఇండస్ వ్యూవ్‌పాయింట్‌తో చూడవచ్చు. కార్గిల్ యుద్ధ సమయంలో బటాలిక్ ప్రాంతం కీలకంగా నిలిచింది. ఇది సుమారు పది వేల అడుగుల ఎత్తులో ఉంది. కార్గిల్, లేహ్, బల్టిస్తాన్ వ్యూహాత్మక లొకేషన్‌లో ఉంది.

# బీహార్‌లో నేరాలు పెరిగిపోయాయి..

### నితీశ్‌కు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నాం

**పట్నా--ప్రజా స్వేచ్ఛ**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రంలోని ఎన్డీయే మిత్రపక్షమైన నితీశ్ కుమార్‌పాలనపై కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి



పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. నేరాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ మేరకు అధికారంలోని నితీశ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు చింతిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.

# జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిది

(మొదటి తరువాయి)

ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమొక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

## అత్యంత విశ్వసనీయ
# నేతగా మోడీ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

(మొదటి తరువాయి)

షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్‌ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# స్వచ్ఛమైన గాలి పీల్చిన ఢిల్లీ..

(మొదటి తరువాయి)

ఢిల్లీ ఎప్పుడూ సతమతం అవుతుంది. ప్రస్తుతం అక్కడ అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు గాలి కదలికల్లోనూ మార్పు వచ్చింది. దీని వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలులు వీస్తున్నాయి. అయితే జూలై 25వ తేదీన మళ్లీ ఎయిర్ క్వాలిటీ మాడరేట్ స్థాయిలో చూపించింది. కానీ రెండుమూడు రోజుల పాటు ఆకాశంలో కాలుష్యం తగ్గడం శుభపరిణామంగా భావిస్తున్నారు. క్లీన్ ఎయిర్‌ను పాజిటివ్ సంకేతంగా చూస్తున్నారు. పర్యావరణ, రెగ్యులేటరీ పరిణామాలు.. అర్బన్ ఎయిర్ క్వాలిటీని పెంచినట్లు అధికారులు చెబుతున్నారు.సీపీసీబీ డేటా ప్రకారం ఢిల్లీలో జూలై 23వ తేదీన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 67గా ఉంది. జూలైలో ఇదే క్లీనెస్ట్ డేగా రికార్డు అయ్యింది. 51 నుంచి 100 మధ్యలో ఏక్యూఐ లెవల్స్ ఉంటే దీన్ని సంతృప్తికరంగా పేర్కొంటున్నారు. దీని వల్ల వాయు సంబంధిత రుగ్మతలు ఉండవని, సాధారణ ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని భావిస్తారు. జూలై 22వ తేదీన ఢిల్లీలో వాయు నాణ్యత 103గా ఉంది. ఇది మోడరేట్ క్యాటగిరీలోకి వస్తుంది. జూలై 24వ తేదీన ఏక్యూఐ .. సంతృప్తికరంగా ఉంది. ఆ రోజు మొత్తం సాటిస్‌ఫాక్టరీ రేంజ్‌లో ఉంది. ఉదయం 9 నుంచి రాత్రి ఏడు వరకు ఏక్యూఐ 76 నుంచి 92 మధ్య ఉంది. ఇక జూలై 25వ తేదీన ఏక్యూఏ.. 128 నుంచి 136 మధ్య రికార్డు అయింది. దీన్ని మాడరేట్ కేటగిరీగా భావిస్తారు

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

(మొదటి తరువాయి)

జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇన్సాస్, ఎస్ఎల్‌ఆర్ రైఫిల్స్ సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. తాజాగా ఎన్‌కౌంటర్‌లో ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది 225 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో 208 మంది బీజాపూర్, బస్తర్, కాంకేర్, కొండగావ్, నారాయణపూర్, సుక్మా, దంతేవాడ జిల్లాల్లోని బస్తర్ డివిజన్‌లో ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చ్ నాటికి మావోయిస్టులను నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

## సరికొత్త మైలురాయిని
# చేరనున్న ఇస్రో..

(మొదటి తరువాయి)

భారత్‌కు చెందిన ఇస్రో, అమెరికాకు చెందిన నాసా సంస్థలు సంయుక్తంగా మిషన్‌ను చేపడుతున్నది. ప్రయోగం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**కీలకం కానున్న ఉపగ్రహం..**

అత్యాధునిక టెక్నాలజీతో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. దాంతో ప్రయోజనాలు సైతం అదేస్థాయిలో ఉంటాయని ఇస్రో వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పులపై అధ్యయనం, సముద్రాలపై అధ్యయనం చేయడంతో పాటు రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కాబోతున్నది. రెండుదేశాలు సంయుక్తంగా కలిసి రూపొందించిన శాటిలైట్‌కు నిసార్‌గా నామకరణం చేశారు. నాసా, ఇస్రో పేర్లు వచ్చేలా ఈ పేరు పెట్టారు. ఈ శాటిలైట్‌ను ఇస్రోకు చెందిన జీఎస్‌ఎల్‌వీ రాకెట్ (GSLV-F 18) మోసుకువెళ్లనున్నది. ఉపగ్రహాన్ని భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలో ప్రవేశపెడుతారు. తొలిసారిగా ఈ శాటిలైట్‌ను సార్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రెండురకాల రాడాలు ఉంటాయి. నాసా ఎల్ బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్ రాడార్లు ఉంటాయి. ఇవి దట్టమైన అడవుల్లో సైతం సమాచారాన్ని సేకరిస్తాయి. భూమి పొరల్లో కదలికలతో పాటు భూమిపై తేమశాతాన్ని కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అలాగే, ఉపరితల నీటి వనరుల మ్యాపింగ్, విపత్తు నిర్వహణతో పాటు అనేక కీలకమైన రంగాల్లో సేవలు అందిస్తుందని ఇస్రో తెలిపింది. భూకంపాలు, మంచు పలకలల్లో మార్పులతో భూమిలో స్వల్ప పగుళ్లను ఈ ఉపగ్రహం గుర్తిస్తుంది.

త్వరలో బ్లూబర్డ్-2 మిషన్..

ఎస్ బ్యాండ్ పేలోడ్‌ను ఇస్రో అహ్మదాబాద్‌లోని ల్యాబ్‌లో అభివృద్ధి చేసింది. ఎల్ బ్యాండ్ పేలోడ్‌ను నాసాకు చెందిన జేపీఎల్ అభివృద్ధి చేసింది. రెండింటిని విలీనం చేస్తూ నిసార్ ఉపగ్రహంలో ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికత, రాడార్ వ్యవస్థ సహాయంతో ఖచ్చితత్వంతో ఫొటోలు తీయొచ్చు.

# ఆందోళనకరంగా ఏపీ ఆర్థిక పరిస్థితి

(మొదటి తరువాయి)

అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ÷ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

(మొదటి తరువాయి)

ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్‌ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ-ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ-ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## కాంగ్రెస్ బీసీ పాలిటిక్స్
# పేరుతో మోసం

(మొదటి తరువాయి)

ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి తరువాయి)




ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## సంపాదకీయం

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా?

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ద వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్దికి ప్రణాళికలు సిద్దం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్దం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్దం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది.

# రైళ్లలో ఆహార నాణ్యతపై 2024-25లో 6,645 ఫిర్యాదులు

### వెల్లడించిన రైల్వే శాఖ మంత్రి

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

రైళ్లలో అందించే ఆహారం విషయంలో ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుంటాయన్న విషయం తెలిసిందే. ఆహారంలో బొద్దింక వచ్చిందనో, పాచిపోయిన ఫుడ్ పెట్టారనో కంప్లెయింట్స్ ఇస్తుంటారు. ఇలాంటి ఫిర్యాదులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాన్ని పంచుకున్నారు. 2024-25లో రైళ్లలో అందించే ఆహార నాణ్యతపై ప్రయాణికుల నుంచి 6 వేలకు పైగా ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ మేరకు రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్.. రైళ్లలో ఆహార నాణ్యత,



కంపెనీలకు కాంట్రాక్టుల కేటాయింపులో పారదర్శకత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేయాలని కోరారు. ఆయన అభ్యర్థనపై స్పందించిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. 2024-25లో రైళ్లలో ఆహార నాణ్యతపై 6,645 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అందులో 1,341 కేసుల్లో ఆహార సరఫరాదారులకు జరిమానా విధించినట్లు చెప్పారు. మరో 2,995 కేసుల్లో కాంట్రాక్టులకు హెచ్చరికలు చేశామని, 1,547 కేసుల్లో తగిన సలహాలు ఇచ్చినట్లు చెప్పారు. మిగతా 762 కేసుల్లో తగిన చర్యలు తీసుకున్నట్లు రాజ్యసభలో కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కల్తీ లేదా అపరిశుభ్రమైన ఆహారంపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందితే.. వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జరిమానాలు విధించడం, క్రమశిక్షణా చర్యలు, కౌన్సెలింగ్ వంటి తక్షణ, తగిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇక ప్రభుత్వం పంచుకున్న డేటా ప్రకారం.. 2023-24లో రైళ్లలో అందించిన ఆహారంపై 7,026 ఫిర్యాదులు వచ్చాయి. 2022-23లో 4,421 ఫిర్యాదులు, 2021-22లో 1,082 ఫిర్యాదులు అందాయి.

# హోంగార్డు పరీక్షలో స్పృహ కోల్పోయిన మహిళ.. కదులుతున్న అంబులెన్స్‌లో సామూహిక అత్యాచారం

**పాట్నా-ప్రజా స్వేచ్ఛ**

హోంగార్డు సెలక్షన్ కోసం హాజరైన మహిళ భౌతిక పరీక్షలో స్పృహ కోల్పోయింది. ఆమెను హాస్పిటల్‌కు తరలిస్తుండగా కదులుతున్న అంబులెన్స్‌లో నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎన్డీయే అధికారంలో ఉన్న బీహార్‌లో ఈ దారుణం జరిగింది. జూలై 24న బోధ్ గయలోని బీహార్ మిలిటరీ పోలీస్ గ్రౌండ్‌లో హోంగార్డుల నియామకం కోసం ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో పాల్గొన్న 26 ఏళ్ల మహిళ స్పృహ కోల్పోయింది. వెంటనే స్పందించిన అధికారులు అక్కడున్న అంబులెన్స్‌లో ఆమెను హాస్పిటల్‌కు




తరలించారు.కాగా, స్పృహ కోల్పోయిన ఆ మహిళపై కదులుతున్న అంబులెన్స్‌లో నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. హాస్పిటల్‌కు తరలించిన తర్వాత వైద్య సిబ్బంది, పోలీసులకు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. ఆమె స్టేట్‌మెంట్ ఆధారంగా బోధ్ గయ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేశారు. ఆధారాల సేకరణకు ఫోరెన్సిక్ బృందాన్ని నియమించారు.మరోవైపు అంబులెన్స్ కదలికలు, హాస్పిటల్‌కు చేరుకున్న సమయానికి సంబంధిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. కదులుతున్న అంబులెన్స్‌లో అపస్మారక స్థితిలో ఉన్న ఆ మహిళపై గ్యాంగ్‌రేప్ జరిగినట్లు నిర్ధారించారు. అంబులెన్స్ డ్రైవర్ వినయ్ కుమార్, టెక్నీషియన్ అజిత్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. పోలీస్ కస్టడీలో ఉన్న వారిద్దరిని ప్రశ్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# సిద్ధరామయ్య, డీకే శివకుమార్ సహాయకుల మధ్య ఢిల్లీలో ఘర్షణ

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య నెలకొన్న విభేదాలు మరో మలుపు తిరిగాయి. ఇరువురి సహాయక అధికారుల మధ్య ఘర్షణ జరిగింది. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో వారిద్దరూ భౌతికంగా కొట్టుకునే పరిస్థితికి ఉద్రిక్తతలు దారి తీశాయి. అసిస్టెంట్ రెసిడెంట్ కమిషనర్, సీఎం సిద్ధరామయ్య స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ (ఎస్డీవో) సీ మోహన్ కుమార్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎస్డీవో హెచ్ ఆంజనేయ మధ్య నెలకొన్న వివాదం తీవ్రమైంది. జూలై 22న కర్ణాటక భవన్‌లోని పరిపాలన బ్లాక్‌లో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో షూ తీసి కొడతానని మోహన్ కుమార్ తనను బెదిరించినట్లు ఆంజనేయ ఆరోపించారు. మిగతా అధికారుల ముందు తన పట్ల అసభ్యత, అవమానకరంగా ప్రవర్తించినట్లు



విమర్శించారు.కాగా, కర్ణాటక భవన్ రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కాంగ్లా జమీర్, కర్ణాటక ప్రధాన కార్యదర్శి షాలిని రజనీష్‌కు ఆంజనేయ అధికారికంగా ఫిర్యాదు చేశారు. మోహన్ కుమార్ తనను వేధించడంతోపాటు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, విధులకు పదే పదే అడ్డంకులు సృష్టించారని ఆయన ఆరోపించారు. తనకు ఏదైనా జరిగితే దానికి మోహన్ కుమార్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కర్ణాటక ప్రధాన కార్యదర్శి రజనీష్ అధికారిక విచారణకు ఆదేశించారు. రెసిడెంట్ కమిషనర్ నుంచి నివేదిక కోరారు. ంరోవైపు డీకే శివకుమార్ ఎస్డీవో హెచ్ ఆంజనేయ తనపై చేసిన ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఎస్డీవో సీ మోహన్ కుమార్ తిరస్కరించారు. క్రమశిక్షణారాహిత్యం, దుష్ప్రవర్తనకు ఆంజనేయ పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఆంజనేయపై ఇతర సిబ్బంది చేసిన అనేక ఫిర్యాదులను మోహన్ కుమార్ ఉదాహరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో క్రమశిక్షణను అమలు చేసే ప్రయత్నంగా తన ప్రవర్తనను ఆయన సమర్థించుకున్నట్లు తెలిసింది.

## 166 మంది మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం..

### త్వరలోనే మిగతా వాళ్లకు..!

**న్యూఢిల్లీ- -ప్రజా స్వేచ్ఛ**

బోయింగ్ డ్రిమ్‌లైనర్ 787 విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు ఎయిరిండియా సంస్థ నష్టపరిహారం డబ్బులు విడుదల చేసింది. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి



చేసిన ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 166 మంది ఫ్యామిలీస్‌కు మధ్యంతర పరిహారంగా రూ.25 లక్షలు ఇచ్చింది. బాధిత కుటుంబాల ఖర్చులు, ఆర్థిక అవసరాల కోసం ఈ మొత్తాన్ని మంజూరు చేస్తున్నట్టు శనివారం సంస్థ వెల్లడించింది.'బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంలో 229 మంది చనిపోగా.. వీళ్లలో147 మంది కుటుంబాలకు ఎయిరిండియా నష్టపరిహారం చెల్లించింది. ఘటన స్థలంలో మృతి చెందిన 19 మంది ఫ్యామిలీస్‌కు కూడా పరిహారం అందజేసింది. అయితే.. ఈ ప్రమాదంలో మరణించిన మరో 52 మంది ప్రయాణికులకు సంబంధించిన కుటుంబీకుల పత్రాలను పరిశీలిస్తున్నాం. వీళ్లకు కూడా త్వరలోనే నష్టపరిహారం ముట్టజెప్పుతాం' అని ఎయిరిండియా అధికార ప్రతినిధి తెలిపారు.

## టికెట్ ఇస్తారా.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయమంటారా?

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేస్తుండగా.. మాజీ ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ కీలక నిర్ణయం



తీసుకున్నారు. ఇటీవలే రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఆయన ఏ పార్టీ అండ లేకుండానే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో తర్వలో జరుగబోయే ఎలక్షన్‌లో తనకు టికెట్ ఇస్తే సరే.. లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని శనివారం తేజ్ ప్రతాప్ హెచ్చరించారు. మహువా నియోజకవర్గం నుంచి తాను బరిలో ఉంటానని ఆయన తెలిపారు.నేను మహువా నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్నా. నాకు, నా టీమ్‌కు ఇక్కడి ప్రజలు ఎంతో మద్దతు ఇస్తున్నారు. యువత కూడా మమ్మల్ని ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. మహువాలో ఆర్జేడీ నాయకుడు తప్ప మరొకరు పోటీ చేస్తే ఓట్లు వేయమని వాళ్లంతా అంటున్నారు. అందుకే.. పార్టీ నాకు టికెట్ ఇస్తే పోటీ చేయాలని అనుకుంటున్నా. అలాకాని పక్షంలో ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటాను' అని అని మీడియా సమావేశంలో తేజ్ ప్రతాప్ వెల్లడించారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'**
**-విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి**
**-తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం : డెమోక్రసీ అవార్డు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ
దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో ఇప్పాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్‌సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్‌రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హొదాల్లో జైపాల్‌రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ప్రాధాన్యతను గుర్తించి ఒక చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్‌లో రాణించిన ఎంతో మంది గొప్ప మేధావులతో ఆయనకు ఏనాడూ వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నేత జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. చివరి శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై ఆయన ఎక్కువగా ఆలోచించేవారని గుర్తు చేశారు.


## విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేదు

### ప్రిన్సిపల్ రవికుమార్

నాగార్జునసాగర్ ,ప్రజా స్వేచ్ఛ
నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు బీసీ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జలాశయ నీటిమట్టం పెరుగుతుండడంతో నీటిని సరఫరా చేయు మోటర్లు పైకి తీయడానికి కొంత సమయం తీసుకోవడంతో నీటి సరఫరా నిలిచింది వెనువెంటనే సమస్యను పరిష్కరించి కొత్త మోటర్లను ఏర్పాటు చేసి నేటి సరఫరాను పునరుద్ధరణ చేశాము. విద్యార్థులకు ప్రతిరోజు ఎలాంటి సమస్య కలగకుండా ఆరోగ్య విషయంలో ఆహార విషయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### పాపన్నపేట,ఎస్సై శ్రీనివాస్ గౌడ్...




పాపన్నపేట,ప్రజా స్వేచ్ఛ
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంజీరా నదికి వరదలు వస్తున్నందున పశువుల, కాపరులు, రైతులు, కూలీలు, ఇతరు లెవరు అటు వైపు వెళ్ళొద్దన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దన్నారు .వర్షం కురుస్తున్న సమయం లో చెట్ల క్రింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలను పట్టుకోవద్దని, సూచించారు. వ్యవసాయ రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా, వ్యవసాయ స్టార్టర్ డబ్బులు, కేబుల్, సర్వీస్ వైర్లు ముట్టు కోవద్దని చెప్పారు. ప్రజలు శిథిల మైన ఇళ్లలో ఉండొద్దన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా100 నెంబర్ కు గానీ,సమాచారం ఇవ్వాలని సూచించారు.

## శంషాబాద్ లో నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



శంషాబాద్ -ప్రజా స్వేచ్ఛ
శంషాబాద్ లో నూతన పెట్రోల్ బంకును శనివారం మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్ శంషాబాద్ లో హెచ్పి శ్రీలక్ష్మి ఫాస్ట్ ఫిల్లింగ్ ఫ్యూయల్ పెట్రోల్ బంకును నిర్మించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జి పి. కార్తిక్ రెడ్డి , బూర్కుంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## కార్గిల్ విజయోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ




బషీర్ బాగ్, ప్రజా స్వేచ్ఛ
కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దురాక్రమాలను తిప్పి కొట్టిన భారత సైనికుల శౌర్య పరాక్రమాలు వెలకట్టలేనివని ఛత్రినాక డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఛత్రినాకలోని సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్, ఆపరేషన్ సింధూర్ పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడి అమరులైన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనమైన నివాళి అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఛత్రినాక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వర ప్రసాద్ శర్మ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉండి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన దేశ సైనికుల పోరాటం, దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమరు జవానులకు దేశ ప్రజలు ఎన్నటికీ మరువని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరా బాద్ నగర కన్వీనర్ కోటి ధర్మతేజ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాద ముసుగులో కాశ్మీర్లోని కార్గిల్ ను ఆక్రమించిన పాకిస్తాన్ నుండి విడిపించడానికి యుద్ధం చేసి కార్గిన్ ను తిరిగి భారత వశం చేసిన సంకేతమే కార్గిల్ విజయ్ దివస్ అని అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ కార్గిల్ విజయ్ దివస్ భారతీయ పౌరులలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక అవకాశం గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ మల్లేష్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్, ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు బి సూర్య సీఎం గన్షామ్ స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, అతిధులు, సంఘ సేవకులు జాతీయ జెండాలను చేతబట్టి అమరవీరుల అమరవీరులైన సైనికులకు అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి ప్రజలను జాగృతి పరిచారు.

## రైతలకు యూరియ కొరత తీర్చాలి

### - రైతు సంఘం




కారేపల్లి ,ప్రజా స్వేచ్ఛ
పంటలకు యూరియా కొరతను రైతలను వేధిస్తుందని దానిని వెంటనేతీర్చాలని తెలంగాణరైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకంబరం, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడికాపులు కాస్తున్నారన్నారు. కారేపల్లి మండలంలో యూరియా ను కారేపల్లిలో ఉన్న సోసైటీ, రైతు ఆగ్రోస్ ల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూరప్రాంతాల్కైన రేలకాయలపల్లి, చీమలపాడు, కమలాపురం, మాధారం రైతులు మండల కేంద్రానికి వచ్చే లోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, ఎరిపోతు భద్రయ్య, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ




సిద్దిపేట,ప్రజా స్వేచ్ఛ
సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు ఈ రోజు మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం నర్సాపురం డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ... కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యకు సంక్షేమ హాస్టళ్లకు పెద్దపీట వేస్తుంది. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం 40% డైట్ మరియు అత్యధికంగా కాస్మెటిక్ చార్జీలు 200% పెంచిన పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులు వారి తండ్రులు సంతోషంగా ఉన్నారు.. హాస్టల్ ను సందర్శించి హాస్టల్ విద్యార్థుల తో వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఒక విధమైన ఆహారం అందించాలన్న సంకల్పంలో చేపట్టిన కామన్ డైట్ మెనూ లో భాగంగా సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు ఉపాధ్యాయులతో కలిసి క్లాస్ రూమ్ లను సందర్శించి విద్యార్థుల తో మాట్లాడి వారి స్టడీ పై అరతీశారు. అలాగే భోజన వసతులు, కిచెన్ రూమ్ లను సందర్శించి అక్కడ ఉన్న వసతులపై అరతీషారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు పెంచిందని విద్యార్థుల భవిష్యత్ బాగుకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజారెడ్డి సిద్దిపేట అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు సాయి ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర మహేందర్ జనార్దన్ రెడ్డి ప్రవీణ్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ పన్యాల మనోహర్ రెడ్డి రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ రెడ్డి మహిళా నాయకురాలు పద్మశ్రీ ఇందిరమ్మ కమిటీ మెంబర్ బద్రి భవాని తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సంస్కృతికి ఓయూ ప్రతిబింబం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**-ఘనంగా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవం**

ఓయూ,ప్రజా స్వేచ్ఛ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి ఉన్నతమైన చరిత్రను కలిగి ఉందని, ఇది తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం రాత్రి జరిగిన ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆలోచనలు ఏమైనా, భావజాలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం కావాలని, అన్ని హక్కులలోకెల్లా భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో కలిసి ముందుకు వెళ్లాలనుకున్నామని, ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని, ప్రతి బిడ్డకూ ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేశంలో మొదటి సరిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చి దిద్దుతున్నామన్నారు. పేదల బతుకులు మారాలంటే విద్యను నిర్లక్ష్యం చేయొద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగమవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అంశాలపై దృష్టి కేంద్రీకరించిందని, ఒకటి విద్య, రెండు వైద్యం అని చెప్పారు. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్పోర్ట్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వీటి వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. పబ్లిక్ యూనివర్సిటీలలో అన్ని బకాయిలనూ చెల్లిస్తున్నట్టు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణం కోసం అవసరమైన చర్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్‌గా వ్యవహరించిన ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం మాట్లాడుతూ.. ఆర్ట్స్ కళాశాల చాలా చైతన్యవంతంగా పని చేస్తుందన్నారు. నిరంతరం విద్యార్థులతో అకడమిక్, కల్చరల్ కార్యక్రమాలతో నిండుగా కొనసాగుతుందన్నారు. 8 నెలల కాలంలో కళాశాలలో గుర్తించదగ్గ మార్పులు వచ్చాయని, దీనికి కారణమైన ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీంని, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌ని ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్మించాలనుకుంటున్నట్టు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి.కాశీం కళాశాల వార్షిక రిపోర్టును ప్రవేశపెట్టారు. ఆర్ట్స్ కాలేజీలో ప్రతిభావంతమైన విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వం నిర్వహించే అనేక ఉద్యోగ నోటిఫికేషన్లలో ఈ కళాశాల విద్యార్థులే ఎక్కువగా ఉంటారని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. జి.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. ఎస్. జితేందర్ నాయక్, యూజీసీ డీన్ ప్రొ. బి.లావణ్య, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొ. సయద్ తలాత్ సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్స్ డా.కొండా నాగేశ్వర్‌రావు, డా. బాలు నాయక్, డా. పి.స్వాతి, డా. సి.ఎస్. స్వాతి, వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న జాతరలో కొబ్బరి కాయల అమ్మకాని వేలం...

కారేపల్లి,ప్రజా స్వేచ్ఛ



దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగనంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలు తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయల అమ్మకాలకు ఈనెల 17వతేదిన వేలం పాటలు నిర్వహించగా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదా పడిరది. దీనికి సంబంధించి ఈనెల 28వతేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్



వనపర్తి జిల్లా,ప్రజా స్వేచ్ఛ

ఈరోజు కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ని బిజెపి పార్టీ కార్యాలయం లో ఆర్మీ జవాన్లకు జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో ఎక్స్ ఆర్మీ రత్న శేఖర్ రెడ్డి కి, ఆంజనేయులు కి, కేశవులు కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కుమారస్వామి , బిజెపి సీనియర్ నాయకులు చిత్తరి ప్రభాకర్, మరియు జిల్లా మహిళా మోర్చా నాయకురాలు టి.అర్చన ఉపాధ్యక్షులు, వారణాసి కల్పన, మాజీ అధ్యక్షులు, సుగురు లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఐటీ సెల్ మాజీ కన్వీనర్ 26 6 వార్డు బిజెపి నాయకులు విజయ్ కుమార్ తదితరులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు..

## హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.

**ఏపీకి చెందిన ఇద్దరు డిఎస్పీలు మృతి**







యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం,ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్ , విజయవాడ జాతీయ రహదారి, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని కైతాపురం స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు డిఎస్పి లో స్పాట్ లో దుర్మరణం పాలయ్యారు. ఏపీకి చెందిన పోలీసులు విజయవాడ నుండి హైదరాబాదు ప్రయాణిస్తున్న స్కార్పియో వాహనం అదుపుతప్పి డివైడర్ పైనుండి దాటుకొని, హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. స్కార్పియో వాహనంలో ఉన్న డి.ఎస్.పి చక్రధర్ రావు, శాంతారావులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అడిషనల్ ఎస్పీ ప్రసాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్కార్పియో డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉండడంతో.. స్థానిక చౌటుప్పల్ పోలీసులు హుటాహుటిన సంఘటన జరిగిన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం స్థానిక హాస్పిటల్ లో ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం హైదరాబాదులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏపీకి చెందిన పోలీసు అధికారులు మృతులిద్దరూ ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. వీరు ఒక కేసు విషయంలో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటన స్థలాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, మరియు స్థానిక ఏసిపి మధుసూదన్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగింది.

## దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన కార్గిల్ అమరవీర జవాన్లకు సెల్యూట్

**అమర జవాన్ల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి..... లింగంగౌడ్**

మిర్యాలగూడ,ప్రజా స్వేచ్ఛ

కార్గిల్ అమర జవాన్ల దినోత్సవం సందర్భంగా వారి యొక్క పోరాటాన్ని తలుచుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమర జవాన్ల యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై 1999 జూన్ 26న కార్గిల్ యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ గా నిర్వహిస్తారని అన్నారు ఈ యుద్ధంలో ఎంతోమంది వీర జవాన్లు తమ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారని మంచు శిఖరాలపై మూడు నెలల పాటు వీర జవాన్లు పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి వారి సైన్యాన్ని చిత్తుగా ఓడించి కార్గిల్ ను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. వారి చేసే త్యాగాలను ప్రతి ఒక్క భారతీయుడు



స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య ధోనేటి శేఖర్,పిచ్చయ్య,తుకారం, శ్రీను,ప్రసాద్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## బోధనీతరు ఉద్యోగులకు జీతాలు పెంచాలి

మహబూబ్నగర్ ,ప్రజా స్వేచ్ఛ

పాలమూరు విశ్వవిద్యాలయంలో బోధినేతర ఉద్యోగులకు వేతనాలు పెంచాలని వినతిపత్రం సమర్పించిన బోధనేతరఉద్యోగుల సంఘం శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలమూరు విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధనేతర ఉద్యోగుల అందరికి కూడా వేతనాలు పెంచాలని గత నాలుగు సంవత్సరాల నుంచి వేతనాలు పెంచకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ సమస్యలతో సతమతమవుతూ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నామని మాకు తొందరలోనే వేతనాలు పెంచాలని కోరారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు ఉద్యోగులకు సమస్యలు తమకు తెలుసని వారికి జీతాలు పెంచే ప్రయత్నంలో ఉన్నామన్నారు. పెద్దలు గౌరవనీయులు ఆచార్య శ్రీనివాస్ సార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ అందరి వేతనాలు పెంచుతానని చెప్పడం జరిగింది దానికి మా ఉద్యోగులు అందరు కూడా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం



అధ్యక్షుడు రామ్మోహన్ జి, ఉపాధ్యక్షులు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి బుర్రన్న, కోశాధికారి రాజేందర్, మరియు సత్యం గౌడ్, నరసింహం, రామకృష్ణ, యూసుఫ్ మధులిక మేడం, శ్వేత మేడం స్రవంతి, నరసింహ గౌడ్, రాము కార్యవర్గ సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజినెస్

## బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ.4,541 కోట్ల లాభాలు

హైదరాబాద్
ప్రభుత్వ రంగ విత్త సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా 2025-26 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 1.8 శాతం వృద్ధితో రూ.4,541.3 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4,458 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.29,628 కోట్ల మొత్తం ఆదాయాన్ని ప్రకటించగా.. గడిచిన క్యూ1లో 4.9 శాతం వృద్ధితో రూ.31,091 కోట్ల ఆదాయాన్ని సాధించింది. బీఓబీ నికర వడ్డీ ఆదాయం 1.4 శాతం తగ్గి రూ.11,435 కోట్లుగా నమోద య్యింది. స్థూల నిరర్థక ఆస్తులు 2.88 శాతం నుంచి 2.28 శాతానికి తగ్గగా.. నికర ఎన్‌పీఏలు 0.69 శాతం నుంచి 0.6 శాతానికి పరిమితమయ్యాయి.

## ఎంజీ నుంచి సైబర్‌స్టర్ ఇవి

### ధర రూ.74.90 లక్షలు

న్యూఢిల్లీ
జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా తన సరికొత్త సైబర్‌స్టర్ ఇవి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారును ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.74.99 లక్షలుగా నిర్ణయించింది. ఇది 3.2 సెకన్లలోనే 1-100 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని పుంజుకోనుంది. 77 కిలోవాట్ బ్యాటరీ కలిగి ఉన్న ఈ కారును ఒక్కసారి చార్జింగ్ చేస్తే 580 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని ఆ కంపెనీ తెలిపింది. నాలుగు రంగుల్లో అందుబాటులోకి తెచ్చిన ఈ ఎస్‌యూవీ ఎంజీ సెలెక్ట్ షోరూమ్‌లలో లభిస్తుందని పేర్కొంది.

# దిగి వస్తున్న బంగారం ధరలు..

ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం, సురక్షితమైన పెట్టుబడికి డిమాండ్ బలహీనపడటం మధ్య బంగారం ధరలు వరుసగా గత మూడు రోజుల నుంచి తగ్గుతూనే ఉన్నాయి. నిన్నటికి ఈ రోజుకు పోల్చుకుంటే శనివారం 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 300లకుపైగా తగ్గుముఖం పట్టి ప్రస్తుతం తులం ధర 1లక్షా 470 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్లపై రూ.200 వరకు తగ్గి ప్రస్తుతం తులం ధర రూ.92,090 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే నిన్నటితో పోల్చితే తాజాగా స్వల్పంగానే తగ్గిందనే చెప్పాలి.
బంగారం ధర ఇంకా ఒక లక్ష రూపాయలు పైనే ఉంది. ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఈ పరిణామం కాస్త ఇబ్బంది కరం అని చెప్పవచ్చు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలి అనుకునే వారికి ఈ ధరలు చుక్కలు చూపిస్తున్నాయని చెప్పవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఏకంగా 93 వేల సమీపం వరకు చేరడంతో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి జేబు భారం మరింత పెంచింది. బంగారం ధరలు ఆల్ టైం రికార్డ్




స్థాయిని తాగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు.
ఇక మరోవైపు వెండి ధర కూడా ఈ రోజు స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా 17 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాలలో లక్షా 27 వరకు ఉంది. వెండి ధర కూడా రికార్డ్ స్థాయి నుంచి ఏ మాత్రం దిగడం లేదు. వెండి ధర భారీగా పెరగడానికి ప్రధానంగా పారిశ్రామికంగా వెండి డిమాండ్ భారీగా పెరగడమే ఒక కారణమని చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో వెండి లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య కూడా భారీగా పెరుగుతుందని చెప్పవచ్చు.

**ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:**
ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,240 వద్ద కొనసాగుతోంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.
విజయవాడలో24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.

# ఎఫ్‌టీఏతో భారత్‌కు ప్రయోజనమే

### ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా

న్యూఢిల్లీ
బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకోవడం ద్వారా భారత్‌కు ప్రయోజనమేనని ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని తాను స్వాగతిస్తున్నానని చెప్పారు. బీఎఫ్‌ఎస్‌ఐ సమ్మిట్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి దోహదం చేయనుందన్నారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని మల్హోత్రా అన్నారు.



# పాకిస్థాన్, వెస్టిండీస్ టీంల కన్నా దరిద్రంగా..టీమిండియా

### 127 టెస్ట్‌ల్లో కేవలం 2 మ్యాచ్‌ల్లోనే విజయం..

క్రికెట్‌లో టెస్ట్ మ్యాచ్‌లు అంటే ఓపిక, పట్టుదల, వ్యూహాలకు నిదర్శనంగా చెబుతుంటారు. అయితే, కొన్నిసార్లు మ్యాచ్ గమనం ఊహించని మలుపులు తిరుగుతుంది. ముఖ్యంగా తొలి ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థికి భారీ ఆధిక్యం (150 పరుగుల కంటే ఎక్కువ) దక్కినప్పుడు, అక్కడి నుంచి తిరిగి వచ్చి మ్యాచ్ గెలవడం అసాధారణమైన ఘనత. ఈ విషయంలో టీమిండియా రికార్డు చూస్తే, అది అంత మెరుగ్గా లేదని తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా, తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగుల కంటే ఎక్కువ ఆధిక్యాన్ని ప్రత్యర్థులకు సమర్పించుకున్న తర్వాత టీమిండియా ఆడిన మొత్తం 127 టెస్టుల్లో కేవలం రెండు సార్లు మాత్రమే విజయం సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక బలహీనతను స్పష్టంగా సూచిస్తున్నాయి.

**భారత్ సాధించిన ఆ రెండు అద్భుత విజయాలు..**
ఈ రెండు విజయాలు టీమిండియా చరిత్రలో



ప్రత్యేకంగా నిలిచాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ లోటును అధిగమించి గెలవడానికి అసాధారణమైన పోరాటం, పట్టుదల అవసరం.
2021లో బ్రిస్బేన్ టెస్ట్ (ఆస్ట్రేలియాపై): ఇది భారత క్రికెట్ చరిత్రలో నిస్సందేహంగా అత్యంత గొప్ప విజయాల్లో ఒకటి. అనేక మంది కీలక ఆటగాళ్లు గాయాలపాలై, ద్వితీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగిన భారత్, ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యాన్ని అప్పగించినా, నాలుగో ఇన్నింగ్స్‌లో 300ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించింది. ఇది యువ ఆటగాళ్ల తెగువ, గొప్ప జట్టు స్ఫూర్తికి నిదర్శనం.2024లో రాంచీ టెస్ట్ (ఇంగ్లాండ్‌పై): స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టెస్టులో కూడా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో వెనుకబడినా, చివరికి పుంజుకుని విజయం సాధించింది. ఈ విజయం, ఛేజింగ్‌లో టీమిండియా ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య లభించిన ఒక అరుదైన అవకాశం.

**ఛేజింగ్‌లో టీమిండియా ఎదుర్కొంటున్న సవాళ్లు..**
గత 12 ఏళ్లలో టీమిండియా టెస్టుల్లో 150 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాలను ఛేదిస్తూ కేవలం రెండు సార్లు మాత్రమే విజయం సాధించింది. 26 టెస్టుల్లో ఇలాంటి పరిస్థితి ఎదురవ్వగా, 17 మ్యాచ్‌ల్లో ఓటమి పాలై, 7 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఈ గణాంకాలు ఛేజింగ్‌లో టీమిండియాకు ఉన్న బలహీనతను స్పష్టం చేస్తున్నాయి. పాకిస్థాన్, వెస్టిండీస్ వంటి జట్లు కూడా ఈ విషయంలో భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయి.

# ఎ మూడేళ్ల తర్వాత సెంచరీ కొట్టిన స్టోక్స్

### ఇంగ్లండ్‌కు భారీ ఆధిక్యం

మాంచెస్టర్ టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సెంచరీతో గర్జించాడు. మూడేళ్ల తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడు శతకం సాధించడం విశేషం. తొలి సెషన్‌లో సిరాజ్ బౌలింగ్‌లో బౌండరీతో స్టోక్స్ మూడంకెల స్కోర్ అందుకున్నాడు. టెస్టుల్లో ఇంగ్లీష్ సారథికి ఇది 14వ సెంచరీ. అంతేకాదు ఒక టెస్టులో ఐదు వికెట్లు.. ఆపై వందతో చెలరేగిన నాలుగో ఇంగ్లండ్ ఆటగాడిగా స్టోక్స్ రికార్డు సృష్టించాడు. ఈ ఆల్‌రౌండర్ కంటే ముందు వెటరన్ ప్లేయర్లు టోనీ గ్రెగ్, ఇయాన్ బోథమ్(5 పర్యాయాలు), గస్ అట్కిన్సన్‌లు ఈ రికార్డు సాధించారు.ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో దంచికొడుతున్న స్టోక్స్ సెంచరీతో పాటు 7వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ ఫార్మాట్‌లో ఈ ఘనత సాధించిన పదమూడో ఇంగ్లండ్ ఆటగాడిగా ఈ ఆల్‌రౌండర్ రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో 7 వేల



రన్స్.. 200లకు పైగా వికెట్లు తీసిన మూడో ఆటగాడిగా మరో రికార్డు తన పేరిట లిఖించుకున్నాడీ డాషింగ్ బ్యాటర్. గ్యారీ సోబర్స్(8,032 పరుగులు, 235 వికెట్లు), జాక్వెస్ కలిస్(13,289 రన్స్, 292 వికెట్లు)లు మాత్రమే ఈ అరుదైన క్లబ్‌లో ఉన్నారు. ప్రస్తుతం అతడు 107 రన్స్ చేయగా బ్రైడన్ కార్సే(18 నాటౌట్) సమయోచితంగా ఆడుతున్నాడు. 8 వికెట్ల నష్టానికి 603 రన్స్ చేసిన ఆతిథ్య జట్టు 245 పరుగుల ఆధిక్యంలో ఉంది.

**బాదుడే బాదుడు**
సిరీస్‌లో కీలకమైన నాలుగో టెస్టులో ఆతిథ్య జట్టు డ్రైవింగ్ సీట్లో ఉంది. టాపార్డర్ నుంచి మిడిలార్డర్ వరకూ అందరూ రాణించడంతో ఆ జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. రెండో రోజు ఓపెనర్లు బెన్ డకెట్(94), జాక్ క్రాలే(84) శుభారంభమివ్వగా.. మూడో రోజు జో రూట్ (150), ఓలీ పోప్(71)లు విధ్వంసం కొనసాగించారు. సుందర్ వరుస ఓవర్లలో పోప్, హ్యారీ బ్రూక్(3)ను ఔట్ చేసి ఉపశమనం ఇచ్చాడు.కానీ, రూట్ సాయంతో బెన్ స్టోక్స్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఇద్దరూ భారత బౌలర్లను పరీక్షిస్తూ పరుగుల పండుగ చేసుకున్నారు. ఈ క్రమంలోనూ రూట్ 38వ సెంచరీ సాధించగా.. స్టోక్స్ హాఫ్ సెంచరీతో మెరిశాడు. మధ్యలో కండరాలు పట్టేయడంతో బ్రేక్ తీసుకున్న అతడు.. ఏడో వికెట్ పడ్డాక క్రీజులోకి వచ్చి బ్యాటింగ్ కొనసాగించాడు. మూడో రోజు అజేయంగా నిలిచి జట్టు కొండంత స్కోర్‌లో భాగమయ్యాడు.

# స్పోర్ట్స్

## ఆ మ్యాచ్ తో టెస్ట్ క్రికెట్ కు బుమ్రా గుడ్ బై ?

### మాజీ క్రికెటర్ సంచలన కామెంట్స్



జస్ ప్రీత్ బుమ్రా గురించి ఒక సంచలన వార్త బయటకు వచ్చింది. టీమిండియా మాజీ క్రికెటర్ ఒకరు, బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని చెప్పారు. దీనికి కారణాన్ని కూడా వివరించారు. లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో 7 వికెట్లు తీసిన భారత జట్టు ఫాస్ట్ బౌలర్, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. జస్ ప్రీత్ బుమ్రా ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌పై ఇప్పటివరకు ఒకే వికెట్ తీశాడు. అతను ఆడుతున్నంతసేపు తన రిథమ్ పట్టుకోవడానికి కష్టపడ్డాడు. ఈ సమయంలో అతను పూర్తిగా ఫిట్‌గా కనిపించలేదు, దీనివల్ల తన లెవల్ కు తగ్గట్లు స్పీడుతో బౌలింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అతని గురించి షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. టీమిండియా మాజీ బ్యాట్స్‌మెన్ మహ్మద్ కైఫ్, జస్ ప్రీత్ బుమ్రా గురించి పెద్ద వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా త్వరలోనే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని కైఫ్ అన్నాడు. "టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా రాబోయే టెస్ట్ మ్యాచ్‌లలో ఆడకపోవచ్చు, అతను రిటైర్మెంట్ కూడా తీసుకోవచ్చు" అని కైఫ్ అన్నాడు. బుమ్రా గాయాలతో బాధపడుతున్నాడని, అందుకే అతను తన రిథమ్ లో కనిపించడం లేదని చెప్పాడు. బుమ్రా చాలా ఆత్మగౌరవం ఉన్న వ్యక్తి అని, ఒకవేళ తను నూటికి నూరు శాతం ఇవ్వలేకపోతే, దేశానికి మ్యాచ్‌లు గెలిపించలేకపోతే, అప్పుడు తనే ఆడనని చెప్తాడని నాకు అనిపిస్తుంది అని కైఫ్ అన్నాడు. వికెట్లు తీయకపోవడం ఒక విషయం అయితే, మాంచెస్టర్ టెస్ట్‌లో అతను బౌలింగ్ చేసిన వేగం చాలా తక్కువగా ఉందని కైఫ్ అన్నాడు. మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ అతని బంతిని అందుకోవడానికి ముందుగా డ్రైవ్ చేసి క్యాచ్ పట్టిన తీరు, బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేదని సూచిస్తుంది. బుమ్రా ఫిట్‌గా ఉంటే, అతను ఎప్పుడు కావాలంటే అప్పుడు వికెట్లు తీయగలడని కైఫ్ అన్నాడు. "బుమ్రాలో ఇప్పటికీ దేశం కోసం ఆడే ప్యాషన్ అలాగే ఉంది, కానీ అతను తన శరీరం, ఫిట్‌నెస్‌తో ఓడిపోయాడు. అతని శరీరం సహకరించడం లేదు. కాబట్టి అతను టెస్ట్ క్రికెట్ ఆడటానికి నిరాకరించవచ్చని నాకు అనిపిస్తుంది" అన్నారు.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA




# ఓటీటీలోకి వచ్చేసిన పృథ్వీరాజ్, కాజోల్ 'సర్‌జమీన్'.

## తెలుగులో ఉచితంగా స్ట్రీమింగ్!

మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ బాలీవుడ్ నటి కాజోల్, సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'సర్‌జమీన్' . కాయోజ్ ఇరానీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. దేశభక్తి ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం నేరుగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక 'జియో హాట్‌స్టార్' లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా జియో హాట్‌స్టార్ సభ్యత్వం లేకుండానే ఉచితంగా అందుబాటులో ఉంచింది చిత్రయూనిట్. దీంతో ఈ వీకెండ్ సినిమా చూద్దామనుకున్నవారికి ఇది మంచి ఎంపిక అని చెప్పవచ్చు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కర్నల్ విజయ్ మీనన్ (పృథ్వీరాజ్ సుకుమారన్) దేశం కోసం ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉంటాడు. అదే స్ఫూర్తితో అతడి కుమారుడు హర్మన్ (ఇబ్రహీం) కూడా సైన్యంలో చేరాలని కలలు కంటాడు. అయితే నత్తితో బాధపడే హర్మన్ సైన్యానికి అనర్హుడని విజయ్ అభిప్రాయం. ఇదిలావుండగా.. ఒక రోజు హర్మన్ కిడ్నాప్ అవుతాడు. "మా వారిని విడిచిపెడితేనే.. నీ కొడుకును నీకు అప్పగిస్తాం" అంటూ ఉగ్రవాదులు బెదిరిస్తారు. ఈ విషయం తెలిసిన హర్మన్ తల్లి మెహర్ (కాజోల్), "కన్న కొడుకు కావాలో, దేశం కావాలో తేల్చుకో" అని విజయ్‌కు పరీక్ష పెడుతుంది. దానికి విజయ్, "దేశం తర్వాతే ఎవరైనా" అని సమాధానం ఇస్తాడు. మరి, ఉగ్రవాదుల చేతుల్లో హతమయ్యాడని భావించిన హర్మన్ ఎలా తిరిగి వచ్చాడు? అంతకాలం ఎక్కడ ఉన్నాడు? ఆ తర్వాత తల్లిదండ్రులతో అతడి ప్రవర్తన ఎలా మారింది? అసలు హర్మన్ టెర్రరిస్ట్‌గా మారాడని విజయ్ ఎందుకు అనుమానించాల్సి వచ్చింది? ఈ ప్రశ్నలకు సమాధానమే 'సర్ జమీన్' కథ.



# వచ్చే నెలలో నన్ను కూడా ఈ అవతారంలో చూస్తారు..

## అనుపమ ఆసక్తికర పోస్ట్

తెలుగు ప్రేక్షకులకు మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ'. చిత్రంలో రావు రమేష్ కూతురు వల్లీగా నటించిన అనుపమ పల్లెటూరి గర్ల్ లుక్‌తో ఆకట్టుకున్నారు. అదే ఏడాది నాగచైతన్యతో నటించిన 'ప్రేమమ్' లోనూ ఆమె కనిపించి మరోసారి ఫ్యాన్స్‌ను మెప్పించారు. ఈ రెండు చిత్రాల్లోనూ ఆమె సెకండ్ హీరోయిన్‌గా కనిపించినా, తన పాత్రలకు 100% న్యాయం చేస్తూ ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయారు.అనంతరం శర్వానంద్‌తో కలిసి నటించిన 'శతమానం భవతి' ఆమె కెరీర్‌కు మలుపు తిప్పిన చిత్రం. లీడ్ రోల్‌లో నటించిన ఈ సినిమాలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది.ఈ విజయంతో తెలుగు పరిశ్రమలో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. ఆ ఆర్వాత అనుపమ వరుసగా సినిమాల్లో నటిస్తూ, రొమాంటిక్ డ్రామాలు, కామెడీ, థ్రిల్లర్‌లలో తన పాత్రల ద్వారా వైవిధ్యాన్ని చూపిస్తూ ముందుకు దూసుకెళు న్నారు. 2023లో విడుదలైన 'టిల్లూ స్క్వేర్' అనుపమ కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా నిలిచింది. ఈ సినిమా రూ.100 కోట్ల గ్రాస్‌ను రాబట్టి, ఆమెకు '100 కోట్ల హీరోయిన్' అనే టైటిల్‌ను తీసుకువచ్చింది. ఇందులో ఆమె స్టైలిష్ లుక్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో ఆమె డిమాండ్ మరింత పెరిగింది. ప్రస్తుతం అనుపమ 'పరదా' అనే ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పోస్టు-ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న 'పరదా' సినిమాను ఆగస్టు 22న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. అయితే రీసెంట్‌గా హైదరాబాద్‌లోని ఐమాక్స్ థియేటర్‌లో కొందరు మహిళలు పరదా కప్పుకొని హరిహర వీరమల్లు చూసేందుకు వచ్చారు. తమ చీరలని తలకి పరదా మాదిరిగా కప్పుకొని సందడి చేశారు. సినిమా స్టార్ట్ అయ్యాక కూడా తీయలేదు. ఇందుకు సంబంధించిన వీడియోని అనుపమ తమ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ..వచ్చే నెలలో నన్ను మా ఫ్రెండ్స్‌ని కూడా అక్కడ మీరు ఇలా చూడొచ్చు.ఆగస్ట్ 22న పెద్ద స్క్రీన్‌లో చూస్తారు అని కామెంట్ చేసింది. మొత్తానికి సినిమా ప్రమోషన్ స్టైల్ అయితే అదిరిపోయిందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో ఆరడుగులున్నా డోంట్‌కేర్..

'ఎత్తు అనేది పెద్ద సమస్యేం కాదు. అదే సమస్య అనుకుంటే రష్మిక నేషనల్ క్రష్ అయ్యేదా? నిత్యామీనన్ ఇంతమందికి అభిమాన నటిగా ఎదిగేదా?' అంటూ అంతెత్తు లేచించి తమిళ అందం ఇవానా. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'మన హీరోల్లో ఎక్కువమంది టాల్ బాయ్సే కదా! మీరేమో షార్ట్.. ఇబ్బంది కాదా? అని ఓ విలేకరి అడగ్గా ఆమె పై విధంగా స్పందించారు.ఇంకా చెబుతూ 'హీరో ఎంత హైట్ ఉన్నా మేనేజ్ చేయగల కెపాసిటీ నాకుంది. నటికి టాలెంట్ ముఖ్యం. హావభావాలతో, అందంతో మెప్పించడం ముఖ్యం. తెరపై ఎత్తును ఎవరూ చూడరు. ఎవర్ని ఎలా చూపించాలనేది డీవోపి చేతిలో ఉంటుంది. ఇప్పుడున్న టెక్నాలజీకి నన్ను హైట్‌గా చూపించడం పెద్ద పనేం కాదు. ఆరడుగుల హీరో పక్కన కూడా నటించి మెప్పించగల సామర్థ్యం నాకుంది.'అంటూ చెప్పుకొచ్చింది ఇవానా. 'లవ్‌టుడే' సినిమాతో తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామ.. రీసెంట్‌గా 'సింగిల్' సినిమాతో తెలుగులో నేరుగా విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం త్రినాథరావు నక్కిన సినిమాలో కథానాయికగా ఇవానా ఎంపికైనట్టు వార్తలొస్తున్నాయి.




# 'కింగ్‌డమ్' సెన్సార్ పూర్తి.. జూలై 31న గ్రాండ్ రిలీజ్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ అభిమానులకు శుభవార్త! ఆయన నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కింగ్‌డమ్' తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో విజయ్ దేవరకొండ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చూన్ ఫోర్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. మరోవైపు ఈరోజు తిరుపతిలో జరుగుతున్న కింగ్‌డమ్ మూవీ ఈవెంట్‌లో సినిమా ట్రైలర్ విడుదల కానుంది. దీనికోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జక్కన్న ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 టీం.. ఇంతకీ ఏం ప్లాన్ చేశాడేంటి..?



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీం రెడీగా ఉన్నట్టు ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com
cell 9381910611, 79892 89492